

# మనం
# కడప | అన్నమయ్య



## రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

### తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



ఒంటిమిట్ట ఫిబ్రవరి 04 (మనం న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా రాజముద్రలతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,గత వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఫోటోతో జారీ చేసిన పాస్ పుస్తకాలపై ప్రజల్లో వ్యక్తమైన తీవ్ర అసంతృప్తిని కూటమి ప్రభుత్వం పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం వాటి స్థానంలో అధికారిక రాజముద్ర ఉన్న పాసు పుస్తకాలను రైతులకు అందజేస్తుందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం నాడు ఒంటిమిట్ట మండలం నారాయణరాజుపేట గ్రామం నందు పర్యటిస్తూ మండల తాసిల్దార్ గారితో కలిసి పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా హాజరై చమర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఈ సర్వే పూర్తయిన తర్వాత రాజముద్రలతో కూడిన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా నూతన విధానం ద్వారా భూమి యజమానులకు పూర్తి హక్కులు లభిస్తాయని చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,మండల స్థాయి అధికారులు,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హత్యరాల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

### ముఖ్యఅతిథిగా సమీక్షా సమావేశానికి హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు






రాజంపేట మనం న్యూస్ ఫిబ్రవరి 4: పవిత్ర పుణ్యక్షేత్రం హత్యరాల శ్రీశ్రీశ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు గొప్ప అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు గౌరవ సబ్ కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బ్రహ్మోత్సవాలపై అధికారులకు పలు సలహాలు సూచనలు చమర్తి జగన్ మోహన్ రాజు చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని,క్యూలైన్లో భక్తులకు సరఫరాతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం ఆయన గౌరవ సబ్ కలెక్టర్ మరియు ఏఎస్పీ గార్లతో కలిసి హత్యరాల నందు పర్యటిస్తూ బహుద నది,దేవస్థానం మరియు ఆలయ పరిసరాలను జగన్ మోహన్ రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు,హత్యరాల చైర్మన్, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## తిరుమల లడ్డులో అసలు నెయ్యే లేదు!

### రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు




రాజంపేట మనం న్యూస్ ఫిబ్రవరి 4: టీటీడీ లడ్డూ కల్తీ ఘటనకు ప్రాయశ్చిత్తంగా కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణం స్థానిక బోయిన పల్లె లో జనసేన శ్రేణులు, కూటమి శ్రేణులు, ప్రజలతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న యల్లటూరు శ్రీనివాస రాజు అనంతరం ఆలయం బయట ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీటీడీ లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడకంపై సిట్ దర్యాప్తులో వెలుగుచూసిన నిజాలను వివరించిన యల్లటూరు శ్రీనివాస రాజు

ప్రత్యక్ష దైవంగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడి కోట్లాది మంది భక్తుల మనోభావాలను వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని యల్లటూరు శ్రీనివాసరాజు గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 20192024 మధ్య కాలంలో గత వైసీపీ ప్రభుత్వ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో ముమ్మాటికీ కల్తీ నెయ్యి వాడినట్లు సిట్ అధికారులు నిర్ధారించారని తెలిపారు. సిట్ దర్యాప్తు, ఛార్జ్‌షీట్ల ద్వారా నెయ్యిలో కల్తీ జరిగిందని, ఆ కల్తీ నెయ్యితోనే స్వామివారి ప్రసాదాలు తయారు చేసినట్లు బట్టబయలైందన్నారు. ఈ విషయంలో వైసీపీ నేతలు భక్తులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యితో దాదాపు 20 కోట్ల లడ్డూలు తయారు చేసి శ్రీవారి భక్తులకు పంపిణీ చేయడం ద్వారా హిందూ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన మహా పాపం చోటుచేసుకుందని వ్యాఖ్యానించారు. ఈ ఘటనకు ప్రాయశ్చిత్తంగా నేడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణిస్తోందన్నారు. ఈ అభివృద్ధిని ఓర్చుకోలేక వైసీపీ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తూ, రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలనే ఉద్దేశంతో వ్యవహరించడం తగదని యల్లటూరు శ్రీనివాస రాజు గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వీర మహిళలు, తెలుగు మహిళలు వెంకటేశ్వర స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ క్లినిక్

### తిరుపతి ఆర్డీవో రామమోహన్ - వెలగచర్ల వీఆర్వోకు షోకాజ్ నోటీస్







పెనగలూరు(ఫిబ్రవరి 04), మనం న్యూస్: భూ సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తిరుపతి ఆర్డీవో రామ మోహన్ తెలిపారు. బుధవారం పెనగలూరు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా రైతులు, ప్రజలు దాదాపు 85 అర్జీలు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఎన్ ఆర్ పురం పంచాయతీ లో దారి ఆక్రమణల పై ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా న్యాయం జరగడం లేదని గ్రామ ప్రజలు ఆర్డీవో కు అర్జీ ఇచ్చారు.

**వెలగచర్ల వీఆర్వోకు షోకాజ్ నోటీస్**

వెలగచర్ల రెవెన్యూ విలేజ్ లో భూ రికార్డులు తారుమారు జరిగాయని ఆరోపిస్తూ గ్రామ ప్రజలు ఆర్డీవోకి వినతి పత్రం ఇచ్చారు. రికార్డుల తారుమారు విషయంలో వీఆర్వో మధు కు షోకాజ్ నోటీస్ ఇచ్చి వివరణ తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ అమరేశ్వరి, డీటీ సుమని, డీటీ శ్రీనివాసులు, ఆర్ ఐ రామ్మోహన్, సర్వేయర్ ప్రభాకర్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.




# దళిత గ్రామానికి స్మశాన వాటికకు దారి చూపించండి

### ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన దార్ల రాజశేఖర్

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 04, మనం న్యూస్ :తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం సిపిఎం మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ఎమ్మార్వో కోనేటి అమర్నాథ్ కు మాధవరం పోడు అరుంధతి వాడ ప్రజలకు స్మశాన వాటికకు దారి చూపించాలంటూ ఆ గ్రామ ప్రజలతో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం దార్ల రాజశేఖర్ మాట్లాడుతూ రైల్వేకోడూరు మండలం మాధవరం పోడు గ్రామపంచాయతీ అరుంధతి వాడ ప్రజలకు స్మశాన వాటికకు పోవడానికి దారి చూపించాలని ఆ గ్రామ ప్రజలతో కలిసి బుధవారం మండల రెవిన్యూ తహసిల్దార్ అమర్నాథ్ వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అంతేకాకుండా గత ఐదు నెలల నుండి స్మశాన వాటిక దారి ఆక్రమణకు గురి అయినదని అనేక సార్లు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గ్రామస్తులను కలుపుకొని అర్జీ రూపంలో తహసిల్దార్ కి ఇవ్వడం జరిగిందని కానీ రెవెన్యూ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని దళిత గ్రామ స్మశానా పైన ఏమాత్రం స్పందించకపోవడం రెవిన్యూ యంత్రాంగానికే సిగ్గుచేటని ఆయన అన్నారు. తక్షణమే ఆక్రమణకు గురైన స్మశాన వాటిక దారి చూపించాలని లేని పక్షంలో ఈ నెల 20వ తేదీ నుండి స్థానిక రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక దళితులను కలుపుకొని సామూహిక నిరాహార దీక్ష చేస్తామని ఆయన హెచ్చరించారు.

## మంత్రి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తకోట మున్సిపల్ కమిషనర్ రమాదేవి



రాయచోటి, మనం న్యూస్, ఫిబ్రవరి 4 ,అన్నమయ్య జిల్లా: రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలోని మంత్రి నివాసం నందు కొత్తకోట మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రమాదేవి మంత్రివర్యులకు పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆమెకు సూచించారు.. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సన్మానించారు.

## వైసిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనయించడం కూటమి ప్రభుత్వానికి తగదు



ముద్దనూరు, ఫిబ్రవరి, 04 (మనం న్యూస్): మండల ఉపాధ్యక్షులుగా జెడి ఇంద్రాణిని ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా మండల అధ్యక్షులు వెన్నపూస పుష్పలత,ఉపాధ్యక్షులకు, ఎంపీటీసీ సభ్యులకు, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం కూటమి ప్రభుత్వానికి తగదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తుందని ఇలా చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు ఇలాంటి అక్రమ కేసులకు ఎవరు భయపడవద్దు అని పార్టీ అధినాయకత్వం సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల ఉపాధ్యక్షులు-2 గా జేడీ ఇంద్రాణి




ముద్దనూరు ఫిబ్రవరి 04 (మనం న్యూస్): మండల ఉప అధ్యక్షులు-2 ఎన్నికను బుధవారం ఎన్నికల పరిశీలకులుగా జాయింట్ కలెక్టర్ నిధి మీనా, ఎన్నికల అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో ముద్దనూరు ఎంపీటీసీ జెడి ఇంద్రాణి ని మండల ఉప అధ్యక్షులు -2గా ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నిక ప్రశాంతంగా ముగిసిన అనంతరం ఉపాధ్యక్షులుగా జెడి ఇంద్రాణినితో జెసి. ఎన్నికల అధికారి సమక్షంలో ప్రమాణస్వీకారం అనంతరం అర్హత పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని రాధాకృష్ణ, మండల ఎంపీపీ వెన్నపూస పుష్పలత, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# లిప్రజా దర్బార్ కార్యక్రమంలో సామాన్య ప్రజలతో మమేకమైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




రాయచోటి, మనం న్యూస్ ఫిబ్రవరి 4, అన్నమయ్య జిల్లా.
రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారి పల్లెలోని తమ నివాసంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరిస్తూ వారి విన్నపాలు వింటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు. సమస్యలతో వచ్చిన ప్రతి వ్యక్తిని ఆత్మీయంగా పలకరించి మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని వారికి భరోసానిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలన్ని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతోంది.ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలను స్వీకరించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండ్ల గణేష్ సంకల్పయాత్రకు సంఘీభావం తెలిపిన నాయకులు



సిద్ధవటం ఫిబ్రవరి 04(మనం న్యూస్) : సినీ నిర్మాత బండ్ల గణేష్ సంకల్పయాత్రకు మండల నాయకులు సంఘీభావం తెలిపారు.కడప నుంచి కొనసాగిన ఈ యాత్ర కు కనుమలోపల్లి నుంచే నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.బాకరాపేట,మాధవరం, ఉప్పరపల్లి గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ఆయనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బండ్ల గణేష్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు నారా చంద్రబాబు నాయుడు పై స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి జరిగిందని న తప్పుడు కేసులు పెట్టి 51 వ రోజు జైల్లో పెట్టారని వైసిపి ప్రభుత్వంలో ఎన్నో అరాచకాలు జరిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తిరుమలకు పాదయాత్రగా వస్తా అని కలియుగ దైవం వెంకటేశ్వరునికి మొక్కుకున్నా అని జనవరి 26 న తెలంగాణ రాష్ట్రం, శంషాద్ నగర్ నుండి సంకల్పయాత్రగా బయలుదేరి వచ్చానని ప్రజలు ప్రతి ఒక్కరు సంఘీభావం తెలపడం సంతోషకరమని ఇప్పటికీ 260, కి, మీ, వరకు పాదయాత్రగా వచ్చా అని తెలిపారు దారి పొడవునా ఆయనకు మండల టిడిపి నేతలు ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ సెక్రటరీ వీరభద్రుడు టిడిపి మండల అధ్యక్షుడు రాజశేఖర్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు పార్లమెంటు ఉపాధ్యక్షులు నాగ ముని రెడ్డి సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు తదితర టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టకు సినీ నిర్మాత బండ్ల గణేష్ పాదయాత్ర



ఒంటిమిట్ట ఫిబ్రవరి 4 (మనం న్యూస్)
సినీ నిర్మాత,నటుడు బండ్ల గణేష్ చేస్తున్న సంకల్పయాత్ర బుధవారం ఒంటిమిట్ట వరకు కొనసాగింది. ఆయనకు టిడిపి నాయకులు బొడ్డే వెంకటరమణ, జెడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి, టిడిపి నేత కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ఘనంగా స్వాగతం పలికారు.ఆయన కోదండ రామాలయం సమీపానగల పార్కు నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తర్వాత ఒంటిమిట్ట కోదండ రాముడిని దర్శించుకుంటామన్నారు. కోదండ రాముడి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే కళ్యాణానికి హాజరవుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలం క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలగుంట ఈశ్వరయ్య, సుబ్బరాయుడు గజ్జల శ్రీనివాసరెడ్డి, సాలాబాద్ బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలు తరీతగతన పూర్తి చేయాలి డిఎల్డివో జీవి.నారాయణ రెడ్డి



చిట్వేలి ఫిబ్రవరి 4 మనం న్యూస్ ప్రతినిధి: ప్రభుత్వం ఆదేశించిన సర్వేలను గడువు లోపు పూర్తి చేయాలని తిరుపతి జిల్లా స్వర్ణ గ్రామా, స్వర్ణ వార్డ్ అధికారి డిఎల్డిఓ జీవి. నారాయణరెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన బుధవారం చిట్వేలీ మండలంలో పర్యటించారు. అనంతరం స్వర్ణ గ్రామ అధికారి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించగా, ప్రోగ్రెస్ తక్కువగా ఉన్న సిబ్బందిని తక్షణమే సర్వే పూర్తి చేయాలని ఇప్పటి వరకు ప్రారంభించని వారు వెంటనే సర్వే ప్రారంభించి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే అక్షర ఆంధ్ర సర్వేను గురువారం లోగా తప్పనిసరిగా పూర్తిచేయాలని వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌ను హెచ్చరించడం జరిగింది. గడువులోపు పూర్తి కాకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ నెల 15వ తేదీలోపు ప్రజల సహకారంతో పూర్తి స్థాయిలో ఇంటి పన్నుల వసూలు చేయాలని ఉప మండల అభివృద్ధి అధికారులు మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు, ఉప మండల అభివృద్ధి అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.



## పి అర్ సి కమిషన్‌ను వెంటనే నియమించాలి

పెనగలూరు(ఫిబ్రవరి 04) మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పి ఆర్ సి కమిషన్ ను వెంటనే నియమించాలని యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి. శ్రీనివాస కుమార్ డిమాండ్ చేసారు. బుధవారం యుటియఫ్ ఆధ్వర్యంలో పి ఆర్ సి లో జరిగిన ఆర్థిక పరమైన నష్టానికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆశించినా న్యాయం జరగలేదని పేర్కొన్నారు. కానీ ఇంత వరకు పి ఆర్ సి కమీషన్ కూడా నియమించలేదని చెప్పారు. ఉద్యోగులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కావున పి ఆర్ సి కమీషన్ ను వెంటనే నియమించి 29 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేసారు. ప్రతినెల పెండింగ్ బకాయిలు చెల్లింపుకు రూట్ మ్యాప్ విడదల చేయాలని పేర్కొన్నారు. నాలుగు పెండింగ్ డిఏలు విడదల చేయాలన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేయాలని తెలిపారు. హెల్త్ కార్డులు పటిష్టంగా అమలు చేసి మెడికల్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి గారికి లేఖలు పంపడం జరుగుతున్నదని చెప్పారు.ఈ కార్యక్రమం లో నాయుడువారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. గంగాధర్ బాబు, యుటిఎఫ్ క్రీడా విభాగం కన్వీనర్ ప్రమోద్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరమణ, స్వామి నాథ్, కబీర్ అహమ్మద్, స్వతంత్ర బాబు,పెద్దన్న,ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యపూజస్వామి కోనలో భక్తులకు వసతులు కల్పించాలని కలెక్టర్‌కు వినతి



సిద్ధవటం ఫిబ్రవరి 04(మనం న్యూస్) : నిత్యపూజకోనమహాశివరాత్రి ఉత్సవాలు-2026 కలెక్టర్ అధ్యక్షతన రివ్యూ మీటింగ్ ఏర్పాటుచేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని తాళపత్రగ్రంథలిపి నిపుణులు నాగదాసరి మునికుమార్ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు విన్నవించారు.

1. పెండింగ్లో ఉన్న నిత్యపూజకోన రహదారి నిర్మాణం,
2. జిల్లా అధికారులను సమన్వయం చేసుకుంటూ సిద్ధవటం మండలం జరిగే నిత్య పూజకోన మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలి.
3. సిద్ధవటంకోటలో వారసత్వ ఉత్సవాలు నిర్వహణ మొదలగు అంశాల గురించి జిల్లా కలెక్టర్ చర్చించడం జరిగిందని సుముఖీ ఎండోమెంట్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు విద్వాన్ నాగదాసరి మునికుమార్ తెలిపారు.

## కడప రిమ్స్‌లో ఏసీబీ దాడులు: లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఇద్దరు ఉద్యోగులు



కడప ఫిబ్రవరి 04(మనం న్యూస్) : కడప రిమ్స్ ఆసుపత్రిలో ఏసీబీ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. సదరం సర్టిఫికెట్ మంజూరు కోసం రూ. 30 వేలు లంచం తీసుకుంటూ సదరం వింగ్ సూపరింటెండెంట్ సుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశులు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు వలపన్నిన అధికారులు.. లంచం డబ్బు తీసుకుంటున్న సమయంలో వారిని అదుపులోకి తీసుకున్నారు.

## వికలాంగులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి

పెనగలూరు(ఫిబ్రవరి 04), మనం న్యూస్: మండల పరిధిలోని వికలాంగులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు తిరుపాల్ తిరుపతి ఆర్డీవో రామ మోహన్, తహసీల్దార్ అమరేశ్వరికి వినతి పత్రం ఇచ్చారు. బుధవారం పెనగలూరు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ క్లినిక్ లో వారు అర్జీ ఇచ్చారు. త్వరలోనే వికలాంగులకు ఇంటి స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో వారికి హామీ ఇచ్చారు.



# అడవికమ్మపల్లెలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

## రూ.32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి ,మనం న్యూస్, ఫిబ్రవరి 4, అన్నమయ్య జిల్లా. అడవికమ్మపల్లె గ్రామంలో శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అడవికమ్మపల్లెలో రూ.32 లక్షలతో మంజూరైన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... అడవికమ్మపల్లి గ్రామంలో మంచినీటి సమస్య మరియు కరెంటు సమస్యను పరిష్కరించేందుకు నూతన బోరు, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామంలో ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని మంత్రివర్యులు తెలిపారు..

**శ్రీవెంకటేశ్వర స్వామి గుడిలో పూజలు నిర్వహించిన మంత్రి**

ఈ కార్యక్రమానికి ముందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు అడవి కమ్మపల్లెలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# సీసీ రోడ్డును ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





రాయచోటి ,మనం న్యూస్, ఫిబ్రవరి 4, అన్నమయ్య జిల్లా. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం సంబెపల్లి మండలం,శెట్టిపల్లి గ్రామం, ఎగువ హరిజనవాడలో రూ.15 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్లను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... సంబేపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎగువహరిజనవాడ గ్రామ ప్రజలు పలు సమస్యలపై మంత్రివర్యులకు అర్జీలు సమర్పించారు ఈ సమస్యలన్నీవెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

# భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ క్లినిక్



పెనగలూరు(ఫిబ్రవరి 04), మనం న్యూస్: భూ సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తిరుపతి ఆర్డీవో రామ మోహన్ తెలిపారు. బుధవారం పెనగలూరు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా రైతులు, ప్రజలు దాదాపు 85 అర్జీలు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఎన్ ఆర్ పురం పంచాయతీ లో దారి ఆక్రమణల పై ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా న్యాయం జరగడం లేదని గ్రామ ప్రజలు ఆర్డీవో కు అర్జీ ఇచ్చారు.

**వెలగచర్ల వీఆర్వో కు షోకాజ్ నోటీస్**



వెలగచర్ల రెవెన్యూ విలేజ్ లో భూ రికార్డులు తారుమారు జరిగాయని ఆరోపిస్తూ గ్రామ ప్రజలు ఆర్డీవోకి వినతి పత్రం ఇచ్చారు. రికార్డుల తారుమారు విషయంలో వీఆర్వో మధు కు షోకాజ్ నోటీస్ ఇచ్చి వివరణ తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమం తహసీల్దార్ అమరేశ్వరి, డీటీ సుమని, డీటీ శ్రీనివాసులు, ఆర్ ఐ రామ్మోహన్, సర్వేయర్ ప్రభాకర్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.ం



# రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డే

### నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

ఒంటిమిట్ట ఫిబ్రవరి 04(మనంన్యూస్) :అధికారంలో ఉన్న గత ఐదు సంవత్సరాలు, అవినీతికే ప్రాధాన్యత ఇస్తూ రాయలసీమను పట్టించుకోని జగన్ రెడ్డి నేడు దొంగ దీక్షలు చేస్తున్నారని,అసలు సిసలైన రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డే అని చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం నాడు స్థానిక ఒంటిమిట్ట నందు విలేకరుల సమావేశం నిర్వహించి జగన్ రెడ్డి దొంగ దీక్షలపై చమర్తి జగన్ మోహన్ రాజు ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 190 రోజుల్లోనే దాదాపు 6 లక్షల ఎకరాలకు తాగునీరు అందించే సాగునీరు అందించే హంద్రీనీవాను పూర్తి చేశామని,నేడు రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులు చెరువులు కళకళలాడుతున్నాయని తెలియజేశారు.అంతేకాకుండా రాయలసీమలో కరువే లేకుండా నాడు అన్న ఎన్టీఆర్ చర్యలు ప్రారంభిస్తే,నేడు చంద్రబాబు దానిని సార్ధకం చేశారని రాయలసీమలోని, తెలుగు గంగ,హంద్రీనీవా,గాలేరు - నగిరి,వెలుగోడు,కెసి కెనాల్,ఎస్ ఆర్ టి సి పలు ప్రాజెక్టుల వెనక ఎన్టీఆర్ చంద్రబాబుల సంకల్పం ఉందని చమర్తి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఒంటిమిట్ట ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగినేని వెంకటయ్య నాయుడు దశదినకర్మలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు



ఓబులవారిపల్లి ఫిబ్రవరి 4 సూర్యా న్యూస్: నిస్వార్ధ సేవాగుణంతో అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగినేని రమేష్ నాయుడు తండ్రి, కీర్తిశేషులు నాగినేని వెంకటయ్య నాయుడు కుటుంబ సభ్యులను పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు పరామర్శించారు. గత నెల 23న పరమపదించిన వెంకటయ్య నాయుడు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ బుధవారం నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా నేతలు తరలివచ్చారు. పరామర్శించిన వారిలో కుడా చైర్మన్ రూపానంద రెడ్డి, వైసీపీ ప్రచార కార్యదర్శి చీర్ల నాగేంద్ర , ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గడ్డం చెంగల్ రాజు, ఎస్పై మహేష్ నాయుడు, సహా వివిధ జిల్లాస్థాయి అధికారులు ఉన్నారు. వీరంతా రమేష్ నాయుడును కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వెంకటయ్య నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కాగా, బుధవారం ఉదయం 10 గంటలకు ఓబులవారిపల్లి మండలం కమ్మపల్లి చిన్న ఓరంపాడులోని స్వగృహంలో వెంకటయ్య నాయుడు దశదిన కర్మ కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వెంకటయ్య నాయుడు కి నివాళులర్పించి నాగినేని రమేష్ నాయుడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఎస్.ఐ. మధుసూదన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ




ముద్దనూరు, ఎబ్రవరి, 04 (మనం,న్యూస్): మండల ఎస్ ఐ గా మధుసూదన్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మైనుద్దీన్ ప్రొద్దుటూరు పట్టణం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లినట్లు పేర్కొన్నారు. కడప వి ఆర్ లో విధులు నిర్వహిస్తు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టినట్లు వివరించారు. మండలంలో శాంతి భద్రతలపై తన వంతు కృషి చేస్తానని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు పట్టణంలోని వై.వి.యస్ పురపాలక బాలికోన్నత పాఠశాల నందు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో పాల్గొని 105 మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఐవీసూ డాక్టర్ గీతా ,కల్లూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ టిబి రోడ్డు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హిమబిందు,అప్తాల్మిక్ ఆఫీసర్ రఘురామిరెడ్డి ,హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు ,కామనూరు హాస్పిటల్ డాక్టర్ మీా తేజ ,గర్ల్స్ హైస్కూల్ హెడ్మాస్టర్ మునెమ్మ ,అధ్యాపకులు, పిల్లలు పాల్గొన్నారు.లిమరియు టీచర్ మధు తదితరులు పాల్గొన్నారు

# కడప రిమ్స్‌లో ఏసీబీ దాడులు: లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఇద్దరు ఉద్యోగులు



కడప ఫిబ్రవరి 04(మనం న్యూస్) : కడప రిమ్స ఆసుపత్రిలో ఏసీబీ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. సదరం సర్టిఫికెట్ మంజూరు కోసం రూ. 30 వేలు లంచం తీసుకుంటూ సదరం వింగ్ సూపరింటెండెంట్ సుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశులు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు వలపన్నిన అధికారులు.. లంచం డబ్బు తీసుకుంటున్న సమయంలో వారిని అదుపులోకి తీసుకున్నారు.